




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం
మార్చి 2, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ జి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## ఒక్క దెబ్బకు 48 మందిని లేపేశాం

- అమెరికా, ఇస్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి
- ఒకేసారి 48 మంది ఇరాన్ అగ్రనేతలను అంతం చేశామన్న ట్రంప్
- ఇస్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి దాడుల పరంపర
- భారత్ నుంచి వెళ్లే 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు

2లో




## న్యాయవాదులు సరిగ్గా ఆలోచిస్తేనే.. ప్రజలకు సరైన న్యాయ జరుగుతుంది!

- తిరుపతిలో కోర్టు భవనాల సముదాయానికి శంకుస్థాపన శుభసూచికం
- నూతనంగా వచ్చే న్యాయవాదులు మరింత చురుకుగా వ్యవహరిస్తున్నారు
- న్యాయవాదులు సరిగ్గా ఆలోచిస్తేనే ప్రజలకు సరైన న్యాయ జరుగుతుంది

# మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు...

## తెలుగువారికి సీఎం రేవంత్ రెడ్డి సూచన

- గల్ఫ్ దేశాల్లోని తెలుగువారు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ సూచన
- ఎంబసీల మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పాటించాలని పిలుపు
- బహ్రెయిన్‌లోని తెలుగువారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఏపీ స్పీకర్ అయ్యన్న
- అవసరమైతే కేంద్రంతో మాట్లాడి క్షేమంగా రప్పిస్తామని హామీ



గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధ మేఘాలు అలుముకుంటున్న వేళ.. ప్రజల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. ఇరాన్‌తో పాటు ఇతర గల్ఫ్ దేశాల్లోని పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అక్కడి తెలుగువారు భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే హెచ్చరికలు, భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని పౌరులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు రాష్ట్ర యంత్రాంగం

2లో




# దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

## విజయవాడలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు

- ముఖ్య అతిథిగా హాజరైన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- జస్టిస్ సిటీలో అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామన్న సీఎం
- న్యాయ వ్యవస్థకు అవసరమైన భూములు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
- అమరావతిని బ్లూ గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడి

అమరావతిలో నిర్మిస్తున్న జస్టిస్ సిటీని దేశంలోనే అత్యుత్తమ మోడల్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడ వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ అథార్టీ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం'పై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా జుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథార్టీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా

- మిగతా 2వ పేజీలో



## డీసీసీల అధ్యక్షులకు నేడు రాహుల్ క్లాస్

- సంస్థాగత నిర్మాణం, పార్టీ ఆలోచనల గురించి దిశానిర్దేశం
- మాటామంతితో పాటు ఫొటో సెషన్లలో పాల్గొననున్న కాంగ్రెస్ అగ్రనేత
- నేడు అనంతగిరిలో తెలంగాణ, ఏపీ డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరం ముగింపు
- హాజరుకానున్న రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ తదితరులు

2లో

# గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ప్రధానంగా చర్చ

- ఢిల్లీకి రాగానే అత్యవసరంగా సమావేశం కానున్న ప్రధాని మోదీ
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సీసీఎస్ భేటీ
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి వార్తలతో పెరిగిన ఆందోళన
- రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక మంత్రులతో కీలక సమీక్ష

## అవి డీప్‌ఫేక్ వీడియోలు... ఇది వైసీపీ వాళ్ల పనే!

- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఫైర్
- సోషల్ మీడియాలో తనపై డీప్‌ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం చేస్తున్నారని వెల్లడి
- టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని ఆగ్రహం
- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడి



# మానవ తప్పిదం వల్లే వేటపాలెం బ్లాస్టింగ్..!

- 21 మంది మృతి.. వేటపాలెం ఫైర్ వర్క్స్‌లో భీకర విస్ఫోటం
- ఫొరెన్సిక్ రిపోర్ట్ సంకేతాలు.. సల్ఫర్ ఒరిపిడి లేదా స్పార్క్ కారణమా?
- భద్రతా నిబంధనల ఉల్లంఘన.. ఒక్క షెడ్డులో 20 మందికి పైగా కార్మికులు
- ప్రభుత్వ చర్యలు వేగం.. యజమాని కుటుంబంపై కేసులు నమోదు

# ఖమేనీ ఖతం

- హైదరాబాదులో నల్ల దుస్తులు ధరించి రోడ్డెక్కిన షియా ముస్లింలు
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యపై హైదరాబాద్‌లో నిరసనలు
- అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ భారీ ర్యాలీ
- ఖమేనీ మృతికి సంతాపంగా ఇరాన్ కాన్సులేట్ వద్ద జెండా అవనతం



అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంపై హైదరాబాద్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆదివారం పాతబస్తీలోని షియా ముస్లింలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. ఖమేనీ మరణవార్త ధృవీకరణ కావడంతో పాతబస్తీలోని షియా ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. పురానీ హవేలీ, నూర్ ఖాన్ బజార్, దారుల్షా తదితర ప్రాంతాల్లో నల్ల దుస్తులు ధరించి, చేతిలో ఖమేనీ ఫొటోలు పట్టుకుని ర్యాలీలు నిర్వహించారు.

- మిగతా 2వ పేజీలో

# కుషాయిగూడలో పట్టపగలే భారీ చోరీ

### 40 తులాల బంగారం, నాలుగు కేజీల వెండి, రెండున్నర లక్షల నగదు చోరీ



కాప్రా, వార్త మిర్రర్, ఫిబ్రవరి 28 :కుషాయిగూడ ప్రాంతంలో ఒక ఇంట్లో భారీ దొంగతనం జరిగిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు తీసి బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, కుషాయిగూడ ప్రాంతంలో నివసించే జె. ఆనంద్ గుప్తా (55), వ్యాపారవేత్త.శుక్రవారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం సుమారు 12 గంటలకు తన కుటుంబ సభ్యులతో కలిసి కుషాయిగూడలో జరిగే కుటుంబ కార్యక్రమానికి హాజరు కావడానికి ఇంటికి తాళం వేసి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. సుమారు సాయంత్రం 4.20 గంటల సమయంలో ఫిర్యాదుదారుని అల్లుడు మణికంఠ ఇంటికి వచ్చి చూడగా, ప్రధాన తలుపు తాళం ఎటువంటి పగుళ్లు లేకుండా తెరిచినట్లు గమనించాడు. అనుమానం రావడంతో లోపలికి వెళ్లి పరిశీలించగా ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడివున్నట్లు గుర్తించాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించి, అందుబాటులో ఉన్న తాళాలను ఉపయోగించి సుమారు 40 తులాల బంగారు ఆభరణాలు, 3.7 కిలోల వెండి వస్తువులు రూ.2.45 లక్షల నగదును దొంగిలించి పరారైనట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి, సీసీ కెమెరా ఫుటేజ్ సేకరణతో పాటు ఆధారాల కోసం పరిశోధనలు కొనసాగిస్తున్నారు. కేసు నమోదు చేసి కుషాయిగూడ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులతో రైతులు బతికే పరిస్థితి లేదు

### వ్యవసాయానికి పెట్టుబడి పెట్టలేక.. పండించిన పంటకు గిట్టుబాటు లేక రైతు గోసను ప్రభుత్వానికి తెలిపిన యువరైతు బతుకమ్మ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కందాడి మణిపాల్ రెడ్డి





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో నకిలీ ఎరువులతో, నకిలీ విత్తనాలతో రైతులు పడుతున్న బాధలను, తెలంగాణ రైతుల పరిస్థితులను కండ్లకు కట్టినట్టు, తన వ్యవసాయ క్షేత్రంలో రైతు సమస్యలను మీడియా ద్వారా చూపిస్తూ, యువరైతు పాత్ర పోషిస్తూ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ప్రభుత్వానికి అర్థమయ్యేలా తెలిపారు యువరైతు బతుకమ్మ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజికవేత్త కందాడి మణిపాల్ రెడ్డి, ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు బంధు, రైతు భీమా, సన్న బియ్యం బోనస్ లాంటి రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, డిమాండ్ చేశారు గత కెసిఆర్ ప్రభుత్వం రైతు సంక్షేపం కోసం ఎన్నో కల్పించిన అంతకుమించి కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారని గుర్తు చేసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఇచ్చిన ఎన్నికల 6గ్యారెంటీలు అమలు చేయకపోగా రైతులను మోసం చేయడం దుర్మార్గమైన చర్యని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరవాలని డిమాండ్ చేశారు. "నేడు రైతు లేనిదే" రాజ్యం లేదని" తెలిపే నాయకులు రైతులు పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు కందాడి మణిపాల్ రెడ్డి

# రంజాన్ పవిత్రతకు నిదర్శనంగా ఇఫ్తార్ విందు



### తార్నాకలో మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్, మార్చి 1: రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తన భర్త, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి తార్నాకలోని తమ నివాసంలో ముస్లిం సోదరుల కోసం ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్‌కు చెందిన ముస్లిం సోదరులు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, సహనం, మానవత్వం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. మతాలకతీతంగా అందరూ ఐక్యతతో జీవించాలన్నదే ఈ పండుగ అసలైన సందేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులు శ్రీలత శోభన్ రెడ్డి, శోభన్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవాభావాన్ని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సామరస్యాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

# ఒక్క దెబ్బకు 48 మందిని లేపేశాం: ట్రంప్

### అమెరికా, ఇస్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి
### ఒకేసారి 48 మంది ఇరాన్ అగ్రనేతలను అంతం చేశామన్న ట్రంప్
### ఇస్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి దాడుల పరంపర
### భారత్ నుంచి వెళ్లే 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు



"ఒక్క దెబ్బకు 48 మంది ఇరాన్ అగ్రనేతలను లేపేశాం.. ఇది మాకు అద్భుత విజయం" అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటన చేశారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. మార్చి 1 నాటికి పరిస్థితి చేజారిపోయి, పూర్తిస్థాయి యుద్ధ వాతావరణం నెలకొంది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ఇరాన్ గుండెల్లో గుబులు రేపింది. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడం ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద విషాదంగా మారింది. టెహ్రాన్ నడిబొడ్డున అమెరికా, ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడ్డాయి. దాదాపు 1,200కు పైగా బాంబులు, ఆయుధ సామగ్రితో ఇరాన్‌పై దాడి చేశాయి. ఈ విధ్వంసంలో ఇరాన్ అగ్రనాయకత్వం కుప్పకూలింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఈ దాడి తీవ్రతను కళ్లకు కడుతున్నాయి. ఇరాన్ ఒకవేళ ప్రతీకారానికి దిగితే, ఇంతకంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ఇది తమ ఉనికి కోసం జరుగుతున్న యుద్ధమని, దాడులను మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, తమ నాయకుడి మరణంతో రగిలిపోతున్న ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌లోని బీట్ షెమెష్‌పై బాలిస్టిక్ మిస్సైల్స్‌తో దాడి చేయడంతో 8 మంది మరణించారు. అటు గల్ఫ్ జలాల్లోని ఇంధన ట్యాంకర్లే లక్ష్యంగా ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో ఓ ట్యాంకర్ పూర్తిగా మునిగిపోగా, మరొకటి ధ్వంసమైంది. ఈ ఘటనలో భారతీయులు కూడా గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. దుబాయ్, అబుదాబి, దోహా వంటి ప్రధాన నగరాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు, ఇరాన్ తన క్షిపణులతో అమెరికా యుద్ధ నౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'పై దాడి చేశామని ప్రకటించుకుంది. అయితే అమెరికా సెంట్రల్ కమాండ్ ఈ వార్తలను ఖండించింది. ఇరాన్ క్షిపణులు తమ దరిదాపుల్లోకి కూడా రాలేదని కొట్టిపారేసింది. ఖమేనీ మరణం తర్వాత ఇరాన్‌లో తాత్కాలిక పాలక మండలి ఏర్పాటైంది. అయతొల్లా అలిరెజా అరాఫీని తాత్కాలిక సుప్రీం లీడర్‌గా నియమించారు. ఈ యుద్ధ ప్రభావం సామాన్యులపైనా తీవ్రంగా పడుతోంది. పాకిస్థాన్‌లోని అమెరికా కాన్సులేట్ వద్ద జరిగిన నిరసనల్లో 9 మంది మరణించారు. యుద్ధం కారణంగా గగనతలం మూసివేయడంతో విమానయాన రంగం కుదేలయ్యింది. భారత్ నుంచి వెళ్లాల్సిన 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు, ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 100కు పైగా సర్వీసులు రద్దయ్యాయి. రష్యా, చైనా ఈ దాడులను ఖండించగా... పరిస్థితి ఇంకా ఏ మలుపు తిరుగుతుందోనని ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.

## కీసర పోలీస్ స్టేషన్లో ఏసీబీ దాడులు



కీసర, వార్త మిర్రర్ : కీసర పోలీస్ స్టేషన్‌లో శనివారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. 35 వేల రూపాయలు నగదును లంచం తీసుకుంటున్న హోంగార్డు నగేష్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.మృతుడు తోటకూర మహేష్ పోస్టుమార్టం రిపోర్ట్ అందించాలంటే మొదట రూ.2 లక్షలు ఇవ్వాలని హోంగార్డు నగేష్ డిమాండ్ చేసినట్లు మృతుడి మేనల్లుడు శరత్ ఆరోపించారు. గాంధీ ఆసుపత్రి డాక్టర్ సందీప్ పేరు చెప్పి రిపోర్ట్ త్వరగా తెప్పించాలంటే డబ్బులు అవసరమని నమ్మబలికారని తెలిపారు.నెలలు గడిచినా రిపోర్ట్ అందకపోవడంతో చివరకు రూ.40 వేలుకు ఒప్పందం కుదిరినట్లు సమాచారం. మొదట రూ.5 వేలు తీసుకున్న నగేష్, రెండో విడతగా రూ.35 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తోటకూర మహేష్ మృతి చెందిన నాలుగు నెలలు గడిచినా పోస్ట్‌మార్టం రిపోర్ట్ ఇవ్వలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.నగేష్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా మాలి శ్రీరాములు నియామకం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా(పి.డి) ప్రాజెక్ట్ డైరెక్టర్ గా మాలి శ్రీరాములు నియామకం. గతంలో శ్రీరాములు యాదాద్రి భువనగిరి జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ డిప్యూటీ గా అనేక సేవలను అందించారు. ఆలేరు నియోజకవర్గం లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే వేగవంతంగా ఇండ్ల నిర్మాణంలో పలువురు చేత ప్రశంస పత్రాలను, అవార్డు పొందిన శ్రీరాములు, 26 జనవరి పూర్వ కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా బెస్ట్ సర్వీస్ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్న శ్రీరాములు రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వేగవంతంగా గృహప్రవేశాలు చేసి రాష్ట్రానికి ఆదర్శంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారుల తో పాటు శ్రీరాములు కృషి ఉంది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏఈ అసోసియేషన్ అధ్యక్షులు గవ్వ రవీందర్ రెడ్డి, డీఈలు నాగేశ్వరరావు, రామ్ సునీల్ మరియు ఏఈలు తదితరులు పాల్గొన్నారు




## వృద్ధులకు ఫలాల పంపిణీ చేసిన మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చ్ 1..నగర మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలసి తార్నాకలోని శ్రీ సాయి అమృత సీనియర్ సిటిజన్స్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులతో కలిసి సాదాసీదాగా, ఆత్మీయంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఓల్డ్ ఏజ్ హోమ్ లో పాల్గొని, వృద్ధులకు ఫలాలను పంపిణీ చేసి, వారి ఆరోగ్యం, సంక్షేమంపై ఆప్యాయతను చాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీలత శోభన్ రెడ్డి, వృద్ధుల సేవ చేయడం తనకు అపారమైన ఆనందాన్ని, తృప్తిని ఇస్తుందని తెలిపారు. సమాజానికి తమ జీవితాన్ని అంకితం చేసిన పెద్దల పట్ల గౌరవం, ప్రేమ చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధుల ఆరోగ్యం, భద్రత, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొని శ్రీలత శోభన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

కేబినెట్ కమిటీ (సీసీఎస్)తో ఆయన భేటీ కానున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా వైమానిక దాడులు చేయడం, ఇదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఈ పరిణామాల దృష్ట్యా భారత్ అప్రమత్తమైంది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి పర్యటనలు ముగించుకుని రాత్రి 9:30 గంటల సమయంలో ప్రధాని ఢిల్లీ చేరుకుంటారు. వచ్చిన వెంటనే రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక శాఖ మంత్రులతో కూడిన సీసీఎస్ బృందంతో సమావేశమవుతారు. ఈ అత్యవసర భేటీలో ప్రధానంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావం గురించి చర్చించనున్నారు. ముఖ్యంగా యూఏఈ, ఇతర గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రత, ఇంధన భద్రత (చమురు ధరలు), సముద్ర వాణిజ్య మార్గాల రక్షణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అవసరమైతే భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు (ఎవాక్యుయేషన్) తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపైనా చర్చ జరగనుంది. అంతర్జాతీయంగా పరిస్థితులు వేగంగా మారుతున్న వేళ.. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు, వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునేందుకు మోదీ సర్కార్ ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.



## మొగుదాల స్వామి గౌడ్ గారికి ఘన నివాళులర్పించిన

### - మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 01

చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్ గారి తండ్రి చౌటుప్పల్ పురపాలక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ గారి మామ గారి దశదినకర్మ వలిగొండ రోడ్లోని ఎస్ ఏం రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు మొగుదాల స్వామి గౌడ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి గౌడ్ గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.,



## 3వ, వార్డు లింగోజిగూడెం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు

### నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్,

### మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కల్లెం దయాకర్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 01



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామం 3వార్డు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలను యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్,చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కల్లెం దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరోధించడమే కాకుండా, విద్యార్థులు మరియు సిబ్బంది భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మాధవ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా మాలి శ్రీరాములు నియామకం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిరాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా(పి.డి) ప్రాజెక్ట్ డైరెక్టర్ గా మాలి శ్రీరాములు నియామకం. గతంలో శ్రీరాములు యాదాద్రి భువనగిరి జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ డిప్యూటీ గా అనేక సేవలను అందించారు. ఆలేరు నియోజకవర్గం లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే వేగవంతంగా ఇండ్ల నిర్మాణంలో పలువురు చేత ప్రశంస పత్రాలను, అవార్డు పొందిన శ్రీరాములు, 26 జనవరి పూర్వ కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా బెస్ట్ సర్వీస్ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్న శ్రీరాములు రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వేగవంతంగా గృహప్రవేశాలు చేసి రాష్ట్రానికి ఆదర్శంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారుల తో పాటు శ్రీరాములు కృషి ఉంది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏఈ అసోసియేషన్ అధ్యక్షులు గవ్వ రవీందర్ రెడ్డి, డీఈలు నాగేశ్వరరావు, రామ్ సునీల్ మరియు ఏఈలు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 281మంది పై కేసులు.....

### సైబరాబాద్ లో వీకెండ్‌స్పెషల్ డ్రంక్ & డ్రైవ్....



సైబరాబాద్ వార్త మిర్రర్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సబరాబాద్ ట్రాఫిక్ డిసిపి × రంజన్ రతన్ కుమార్ తెలిపారు.ఈ డ్రైవ్‌లో భాగంగా 281 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.224 ద్విచక్ర వాహనదారులు, 08 ఆటోలు,42 కార్లు, 07 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 246మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,19 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,16 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (23.02.202628.02.2026) లో మొత్తం 218 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో13 మందికి జరిమానా, జైలు శిక్ష,05 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,200 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి - ఫోరం నాయకులు...

### ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి,ఇల్లును నిర్మించి ఇవ్వాలి...



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది మార్చి 01

మలిదశ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని చౌటుప్పల్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు.చౌటుప్పల్ మండల కేంద్రంలోని నలంద డిగ్రీ కాలేజీలో ఉద్యమకారుల ఫోరం సమన్వయకర్త కట్టెల లింగస్వామి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో బాతరాజు సత్యం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో అన్నిటినీ వదులుకొని ఉద్యమమే జీవితంగా అన్నట్లుగా ఉద్యమకారులం నిలబడి తెలంగాణ కోసం కొట్లాడామని వారిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. తాడూరు పరమేష్ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో అనేకమంది కేసులపాలై జైలు జీవితం అనుభవించి,సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా,ఆరోగ్యపరంగా పూర్తిగా నష్టపోయామని ప్రభుత్వం ఇప్పటికైన ఉద్యమకారులను ఆదుకోవాలని అన్నారు. ఉప్పు కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యమకారులను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. ఈ సమావేశం చేసిన డిమాండ్స్:-1,ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లును నిర్మించి ఇవ్వాలి.2,ఉద్యమకారులకు పింఛన్లు మంజూరు చేయాలి.3,ఉద్యమకారులకు హెల్త్ కార్డులు, మరియు బస్ పాసులు ఇవ్వాలి.4,మిగిలిపోయిన అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి.5,అధికార పార్టీలో ఉన్న ఉద్యమకారులకు నామినేట్ పదవులు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బాతరాజు సత్యం, ఉప్పు కృష్ణ,తాడూరు పరమేష్,కట్టెల లింగస్వామి, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, రిక్కల మహేందర్ రెడ్డి, బోయ లింగస్వామి, బోరం శేఖర్ రెడ్డి,ఎస్.కె మున్న,గరిశె మహేష్,ఎండి ఇబ్రహీం, కద్తాల చంద్రశేఖర్, శ్రీనివాస్, ప్రవీణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమర వీరులకు ఘన నివాళులు

### ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 01

చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ చౌటుప్పల మండల కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా అనాటి ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కాలంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురై గాంధీభవప్తై దాడి చేసిన ఘటనలో ప్రమాదావశత్తు 90% కాలి తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఎమ్మార్పీఎస్ మాదిగ జాతి యుద్ధ వీరులైన పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ,మహేష్ మాదిగ, హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిలో భాగంగా పోలీస్ లాఠీ చార్జీలో గాయపడి మృతి చెందినభారతి మాదిగ, పోరాటాలు మాదిగ జాతి ఎప్పుడు మర్చిపోదని అన్నారు. అలాగే వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అలాగే మాదిగ దండోరా ఉద్యమం లో వేలాదిమంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై ఉన్న కేసులను కేసులు వెంటనే కొట్టివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేడి యాదయ్య,మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహజన్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు బోయ మల్లేష్,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు సుక్క అర్జున్ మాదిగ,సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి, ఎం జె ఎఫ్ మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ తాళ్ల సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాజ్ పేరియర్, విహెచ్ పిఎస్ జిల్లా నాయకులు గద్దం ప్రభాకర్, బద్రి గాలయ్య, బోయ సృజన్ భరద్వాజ్ , తదితరులు పాల్గొన్నారు...

# చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.

### ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల దోపిడిని అరికట్టి విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి.

### పెండింగ్ నా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి.

### -ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 01

చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడ్చిన పాలక ప్రభుత్వాలే ప్రవేటు విద్యారంగంపై మొగ్గు చూపడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. ఆదివారం రోజున చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఎస్వీఆర్ కన్వెన్షన్ లో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది, విశ్వత సాయి సమావేశం ప్రారంభత సూచికంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కడిగిన అరుణ పతాకాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మేడబోయిన మమత ఆవిష్కరించారు, అనంతరం సమావేశం ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని 11 సంవత్సరాలు గాడుస్తున్న హామీగానే మిగిలిపోయిందని ప్రభుత్వాలు మారుతున్న గాని ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలో పాలక ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కనపడటం లేదు,తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య పూర్తిగా నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితి ఉన్నది ప్రభుత్వ విద్యను ప్రభుత్వమే బలోపేతం చేయాల్సిన పాలక ప్రభుత్వాలే ప్రవేటు విద్య వైపు మగ్గుచూపే పరిస్థితి నెలకొందని, విద్యార్థులు అమలు చేయకుండా ఇష్టానుసారంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీలు చేస్తున్న పరిస్థితుల్లో ఉన్నది రాష్ట్రంలో దేశాల మంత్రి కేటాయించకుండా విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తా ఉన్నది పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నది. విద్యార్థులకు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది కళాశాలలో సర్టిఫికెట్లు ఇచ్చే పరిస్థితి లేదు అదే విధంగా దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో విద్యార్థులు, అధ్యాపకులపై జరిగిన అమానుష దాడిని ఎస్ఎఫ్ఐ ( ఎస్ఎఫ్ఐ ) తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అండతోనే క్యాంపస్‌లలో ఏబీవీపీ గూండాలు స్వైరవిహారం చేస్తున్నారని మండిపడ్డారు. ముసుగులు ధరించి విద్యార్థినుల హాస్టళ్లలోకి చొరబడి, ఇనుప రాడ్లతో దాడి చేయడం పిరికిపంద చర్య అని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలను హింసతో అణచివేయలేరని, విద్యార్థి లోకం ఈ దాడులను ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థి నాయకుల బహిష్కరణ ఎత్తివేయాలి: ఎం.మమత రాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యార్థి సంఘాన్ని ఎన్నికల తమ ప్రతినిధులను ఎన్నుకున్నారని వి.సి.ని వైఖరిని ప్రశ్నించినందుకు వారిని క్యాంపస్ నుండి బహిష్కరణ చేయడం దుర్మార్గపు చర్య తక్షణమే వారిపై బహిష్కరణ ఎత్తివేయాలి లేకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తాము. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్ తిగుల్ల శ్రీనివాస్ ధరావత్ జగన్, సహాయ కార్యదర్శి పుట్టల ఉదయ్, ఇందు రాణి,గాయత్రి,జిల్లా కమిటీ సభ్యులు ప్రకాష్,శ్రవణ్ రెడ్డి,నరేందర్, ఈయన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటెపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు , యుటిఎఫ్ జిల్లా నాయకులు యాదయ్య ,సైదులు, అరుణ, బంగారు నరసింహ, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు నంద, లక్ష్మీపతి ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, పల్లె శివ, గుండు నరసింహ, నరేష్ ,వెంకటేష్, వరుణ్,మల్లేష్ పాల్గొన్నారు....

# భాష్యం స్పెక్ట్రమ్ 2026 ఎడ్యు ఎక్స్ ప్రో

### కార్యక్రమాన్ని ప్రారంభించిన వనస్థలిపురం ఎస్సై నాగరాజు



ఎల్బీనగర్ 1 మార్చ్ వనస్థలిపురం భాష్యం పాఠశాలలో స్పెక్ట్రమ్ 2026 ఎడ్యు ఎక్స్ ప్రో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, భాష్యం పాఠశాలల జె డి ఓ అంకంరావ్, భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ సుజాత, లిటిల్ చాంప్స్ స్కూల్ ప్రిన్సిపల్ హేమ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడ్యు ఎక్స్ ప్రో షో కార్యక్రమం ద్వారా విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథం, నాయకత్వ లక్షణాలు సమాజం పట్ల చక్కటి అవగాహన కలుగుతుందని గుర్తు చేశారు. ఈ ఎడ్యు ఎక్స్పో షో లో విద్యార్థులు ప్రదర్శించిన బ్రెయిన్ ఈక్వేషన్, రోబోటిక్ షిప్, న్యూరాలిక్ మోడల్స్, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, వినియోగదారుల హక్కులు, మాకు అసెంబ్లీ, ఫస్ట్ ఎయిడ్, సైన్స్ వరల్డ్, బ్లడ్ స్టిక్, డయాగ్నస్టిక్ సెంటర్, సాంప్రదాయ వంటల విధానాలు, ఆధునిక వంటల విధానాలు తదితర అంశాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అద్భుతమైన అంశాలను ప్రదర్శించిన విద్యార్థులను ముఖ్య అతిథులుగా హాజరైన సబ్ ఇన్స్పెక్టర విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా కృషి చేస్తున్న భాష్యం పాఠశాల యజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులనపొంది ఏటా 5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం పొందండి

### సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డుల ఆన్లైన్ లో నమోదు చేసుకోవడానికి (డి బి ఎస్2.0 వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 4 రోజులపాటు 60 సంవత్సరాల్లోపు ప్రతి ఒక్కరు ఈ అవకాశానికి సద్వినియోగం చేసుకొని ఎంతో విలువైన ఈ ఆరోగ్య భీమా కార్డులను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు అనేది కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఒక పథకం దీనిని నేషనల్ హెల్త్ అథారిటీ అమలు చేస్తుంది ఇది కుటుంబానికి ఏటా 5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తుందని. ఇది ఏదైనా నిర్దిష్ట ప్రైవేటు కంపెనీ కాదు ప్రభుత్వ ఆరోగ్య భీమా పథకం అని తెలిపారు 5 లక్షల వరకు నగదు రహిత వైద్యం అర్హత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, బొమ్మరపు రామకృష్ణ, బిట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్ గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్....

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో జరిగిన పెరుక రమేష్ పటేల్ గృహప్రవేశవేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. మరియు మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు నూతన గృహ ప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న గల్ఫ్ కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

### - గల్ఫ్ జేఏసి నాయకులు గోవిందుల జలపతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 1ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధంలో మధ్యలో ఉన్న అనేకమైన గల్ఫ్ దేశాల పైన ఇరాన్ దాడి చేస్తుంది కావున ఒమన్, ఖథార్, దుబాయ్, కువైట్, అబుధబి ల పై దాడులు భీకరంగా జరుగుతున్న సందర్భంగా గల్ఫ్ కార్మికులు ఎవరుకుడా బయటకు రావద్దు, ఆ దేశ ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం నడుచుకువాలి. అనేక దేశాల్లో, విమనాశ్రయాలో అనేక మంది ప్రజలు, సెలబ్రెటీలు చిక్కుకున్న సంగతి వివిధ మాధ్యమాల ద్వారా మనం చూస్తూనేవున్నాం. కావున మీరు కూడా స్వదేశనికి వచ్చే కార్మికుల ఎవరైనా ఉంటే మీరు కొంత సమయం తీసుకోని రగలరు. మీరు నివసిస్తున్న దేశాలు ఆదేశించిన అంశాలను పరిణాల్లోకి తీసుకుంటూ ఏదైనా ఇబ్బంధులు ఉంటే ఆయా దేశల్లో ఉన్న భారత రాయబార కార్యాలను సంప్రదించగలరని గల్ఫ్ జేఏసి నాయకులు గోవిందుల జలపతి కోరారు.

## రామాజిపేట మున్నూరుకాపు నూతన కార్యవర్గం ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజిపేట లో మున్నూరుకాపు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా బోలిశెట్టి నారాయణ, ఉపాధ్యక్షులుగా కోల శంకర్, కార్యదర్శి గా దశమందం లక్ష్మన్, సహా కార్యదర్శి గా దశమందం వెంకటరెడ్డి లతో పాటు 5 కార్యవర్గ సభ్యులు గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గాన్ని మున్నూరు కాపు సంఘ సభ్యులు, స్థానిక నాయకులు అభినందించారు.



## కుమారి సాన్వి సాగర్ ని అభినందించిన

## - పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు

### విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతులుగా ఎదగాలి పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్

చింతపల్లి వార్త మిర్రర్ ప్రతినిధి

ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాన్వి సాగర్ ను కలిసి అభినందించిన పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూసాన్వి సాగర్ చదువు మాత్రమే కాకుండా నడవడిక, సమాజం పట్ల బాధ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం, విద్యా బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం, తోటి విద్యార్థుల పట్ల స్నేహం సహాయ సహకారాల వంటి గుణాలను పెంపొందించుకుందని సాన్విసాగర్ ని కొనియాడారు ఇదే స్ఫూర్తితో ఉన్నత చదువులు అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు



## బాలాపూర్ లో కోలన్ శంకర్ రెడ్డి అధ్యక్షతన హిందూ ఐక్యవేదిక సమావేశం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 01 : మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లోని కోలన్ శంకర్ రెడ్డి నివాసంలో బాలాపూర్ హిందూ ఐక్యవేదిక సమావేశం కోలన్ శంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా పోలిస్ ఏసీపీ స్వర్గీయ సత్తయ్య వర్థంతి అలాగే చిల్కూరు బాలాజీ ప్రధాన అర్చకులు సౌందర్య రాజన్ మృతికి సంతాపం తెలిపారు ఈ సమావేశము నకు ముఖ్య అతిథిగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు పుల్లారెడ్డి స్వీట్స్ అధినేత జి రాఘవరెడ్డి ప్రధాన కార్యదర్శి ఆర్ శశిధర్ లు పాల్గని మాట్లాడుతూ హింధూ నాయకులుపై కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు, హిందువులు మన జాతిని మన ఐక్యత కోసం తెగించి కొట్లాడారని అన్నారు వారికి ఏ ఇబ్బంది ఎదురైనా గణేష్ ఉత్సవ సమితి అండగా ఉంటుందని అన్నారు, హిందువులు దేశం కోసం ధర్మం కోసం పోరాటం చేయాలన్నారు హిందూ శక్తి ధర్మ శక్తి గా నిలుపాలన్నారు ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ రఘునందన్ చారి, కరోడ్ మహల్ జీ , వంగెట్ లక్ష్మా రెడ్డి, నావర్ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేష్ మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు , చిగిరింత పెద్ద నర్సింహా రెడ్డి, మల్ల రెడ్డి కొంతం ప్రకాష్ రెడ్డి, కల్లెం లక్ష్మ రెడ్డి, గిరుకటి కృష్ణగౌడ్ , కే జోరల ప్రభాకర్ , బోర రవి ఎంఆర్పీఎస్, కే మున్నా, కుర్మ కొండల్, రితున్ రెడ్ శ్యామ వినోద్, అంతఃపురం శ్రీనివాస్ రెడ్డి మునగాల ప్రభాకర్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి లక్ష్మణ్ రాజ్, కామాల కుమార్, కొంతం సంపత్ రెడ్డి, అరవింద్ గౌడ్, ఎస్ సి ఆర్ పి సి నాయకులు సూర్యప్రకాష్, రవికుమార్, ఆర్ శేఖర్ రెడ్డి, సామ్రెడ్డి మహిపాల్ రెడ్డి, సంజయ్ గణతే ఇతరులు పాల్గొన్నారు

# జక్కిడి చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కు కంటి వెలుగు కార్యక్రమం

### సీనియర్ సిటిజెన్లకు కంటి అద్దాలను అంద జేసిన జక్కిడి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రఘువీర్ రెడ్డి



ఎల్బీనగర్ 1 మార్చి మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలో ఉన్న ఆదర్శ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "కంటి వెలుగు" కార్యక్రమం విజయవంతంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కంటి వెలుగు కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కంటి పరీక్షల్లో పాల్గొన్న సుమారు 250 మంది సీనియర్ సిటిజన్సకు, స్థానికులకు నాణ్యమైన కళ్ళ అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, వారికి మెరుగైన చూపు మరియు సౌకర్యవంతమైన జీవన విధానాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి తెలిపారు. సమాజ సేవలో భాగంగా నిరంతరం ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ సేవలను స్థానికులు అభినందించారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం వారికి ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టీచర్ల వేతనాలను ప్రస్తావించడం విడ్డురం

### - పిఆర్సీ ప్రకటించి..సీపీఎస్ రద్దు చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 1

విద్యా కమిషన్ చేసిన సిఫార్స్ లో టీచర్ల వేతనాల గురించి ప్రస్థావించడం విడ్డురంగా ఉందని పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, రాయికల్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల గంగారాజం, రాపర్తి నర్సయ్యలు అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ లో ఆదివారం జరిగిన మండల శాఖ సమావేశం జరిగింది. విద్యా కమిషన్ రాష్ట్రంలో విద్యభివృద్ధి కి చేపట్టాల్సిన అంశాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సింది పోయి... ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రభుత్వానికి సిఫార్స్ చేయడం అన్యాయం అన్నారు. పెండింగ్ లో ఉన్న డిఎలు, పీఆర్సీ వెంటనే ప్రకటించాలి. సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగుల డిఏ ఏరియల్స్ అందజేయాలని..

ఎన్నికల మేనిపెస్టోలో పేర్కొన్న విధంగా సిపిఎస్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నావేని మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యక్షులు చెట్పల్లి బాపూరావు, సిలివేరి రమేష్, ఊసకోల రాము, తదితరులు పాల్గొన్నారు.

## త్రయోదశి పర్వదినశీ సందర్బంగా ప్రత్యేక పల్లకి సేవ, స్వామి వారికి పంచామృత అభిషేకం

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మార్చి 1



ఆదివారం (భానువాసరే ఫాల్గుణ మాసం శుక్ల పక్షం) త్రయోదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం, దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ, గోమాత పూజ నిర్వహించబడినది. సూర్య భగవానుని విశిష్టత ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవానునకు భక్తులు ముడుపులు కట్టారు. అనంతరం పుష్యమి నక్షత్రం సందర్భంగా గోమాత పూజ, పిల్లలకు జ్ఞాపక శక్తి పెంపొందించే ఔషధం ఉచితం గా వితరణ చేయడం జరిగింది. తదనంతరం శ్రీ సాయి జ్ఞాన యజ్ఞం ట్రస్ట్ విజయవాడ తిరు సాయి రచించింన నాలో మహాభారతం పుస్తకం ఉచిత పంపిణి చేసారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, సహాయ కోశాధికారి గోపి-స్వాతి, సహ కార్యదర్శి భారతాల రాజ సాగర్, పెద్ది శ్రీనివాస్, వేముల రాజేష్,చెన్నూరి శ్రీధర్, ఎలిమిళ్ల సత్యనారాయణ, భీంరావ్, నరేష్, రాజు, అర్చకులు శ్రీహరి పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్గా ఎండి రహీం నియామకం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 1 : తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్గా ఎండి రహీం ను నియమించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి అయిన రహీంకు నియామక పత్రాన్ని సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అందజేశారు. నిన్న జరిగిన తెలంగాణ ఉద్యమకారుల మీడియా సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి హాజరైన మలిదశ ఉద్యమకారుల సమక్షంలో ఈ నియామకం జరిగినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎండి రహీం మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కన్వీనర్గా నియమించిన వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే జిల్లా, రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేసి ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు రావలసిన సంక్షేమ ఫలాలు అందే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛన్, గుర్తింపు కార్డుల వంటి హామీలు నెరవేర్చే వరకు మలిదశ ఉద్యమకారులను ఐక్యం చేసి ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ఉద్యమకారులు ఐక్యమై తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాజకీయ శక్తిగా ఎదుగుతామని తెలిపారు. అస్సాం రాష్ట్రంలో ఉద్యమకారులు రాజకీయంగా ఎదిగినట్లే, తెలంగాణలో కూడా ఉద్యమ నేత డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయడానికి సిద్ధం కావాలని మలిదశ ఉద్యమకారులకు పిలుపునిచ్చారు.

## శ్రీశ్రీశ్రీ ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 01 :మహేశ్వరం నియోజకవర్గం, కందుకూరు మండలం, మీర్కాన్‌పేట గ్రామంలో ఈనెల 5వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ ఈదమ్మ తల్లి శ్రీ మదాంత మహారాజు శిఖరం, జీవధ్వజస్తంభం, సింహ వాహనం, బలిపీఠ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావలసిందిగా ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి ఆమెను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మిర్ఖాన్ పెట్ సర్పంచ్ ఆలూరీ నరేష్,మాజీ సర్పంచ్ శేఖర్,ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్ మాజీ ఎంపీటీసీ సత్తయ్య వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.



## భూములు కొనసాగింపు పై - సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను వివరించిన కిచ్చెన్న

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 01 : కోకాపేటలో విశాఖ శారదా పీఠానికి కేటాయించిన భూములను కొనసాగిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం పంపిన సమాచారాన్ని రాష్ట్ర నాయకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుతో కలిసి ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామికి అందజేశారు. జలమండలికి కేటాయించిన శారదాపీఠం భూములను తిరిగి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇవాళ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్, గిడుగు రుద్రరాజు శారదాపీఠానికి వెళ్లి వివాదానికి తెరదించారు.

## హిందువుల ఐక్యత కొరకే హిందూ సమ్మేళనాలు - శ్రీరాములు అందెల



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 01 : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు ద్వారా హిందువులలో ఐక్యతను పెంచేందుకు హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆదివారం మొదటి హిందూ సమ్మేళనం మహేశ్వరం నియోజకవర్గ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోగల నాదర్గుల్ డివిజన్ అల్మాస్గూడ గ్రామంలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన సంస్కృతిక సమితి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ అనంత భారతి స్వామీ జీ ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ శ్రీ లింగం శ్రీధర్ జి మహిళా వక్తగా మౌనిక సుంకర , హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారతమాతకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు వివిధ క్షేత్రాల నాయకులు, వివిధ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కలిసిన దళిత జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ యాదగిరి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 1 : రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను దళిత జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ యాదగిరి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొజ్జ యాదగిరి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు అన్ని శాఖల్లో ఉద్యోగ అవకాశాలను భర్తీ చేయాలని, ముఖ్యంగా రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే నింపాలని మంత్రిని కోరారు. అలాగే గత ప్రభుత్వంలో పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరికి ఇళ్లు లభించగా, చాలా మందికి ఇప్పటికీ అందలేదని మంత్రికి వివరించారు. మిగిలి ఉన్న ఇళ్లను ఈ ప్రభుత్వంలో గానీ, గత ప్రభుత్వ కాలంలో గానీ దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు చేర్యాల బాలయ్య, బీసీ నాయకుడు కూనూరు కుమార్ గౌడ్ పాల్గొన్నారు.